https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 11

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / సెప్టెంబర్ 17 / 2022

https://vijayamdaily.com







# గుండెల నిండా జనగణమన

- ఉమ్మడి ఖమ్మంలో రేపరేపలాడిన జాతీయ జెండా
- వేలాది మంది చేతుల్లో ముచ్చటగొలిపిన మువ్వేన్నల జెండా
- ఘనంగా తెలంగాణ జాతీయ సమైఖ్యాత వజ్రోత్సవ పండుగ
- ప్రతి నియోజకవర్గంలో అద్భుతంగా ర్యాలీ
- తరలివచ్చిన వేలాది మంది జనం
- ఖమ్మంలో హాజరైన మంత్రి పువ్వాడ, కలెక్టర్, సీపీ
- మధిరలో హాజరైన సీఎల్పీ నేత భట్టి, పార్లమెంటరీ నేత నామా, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి
- మణుగూరులో హాజరైన ప్రభుత్వ విప్ రేగా
- సత్తుపల్లిలో సండ్ర, పాలేరులో కందాళ, తాతామధు హాజరు

**పల్లెపల్లెన, ప్రతి మనిషి చేతిన మువ్వేన్నల జెండా రేపరేపలాడింది.. గుండెనిండా జాతీయగీతాన్ని నింపింది.. ప్రతి గొంతు వందేమాతరం అంటూ నినదించేలా చేసింది.. ప్రతి చేయ్యి భారత్ మాతికి జై అంటూ పిడికిలి బిగిసింది.. ప్రతి వీధి కన్నుల పండుగా మారింది.. సుజలాం, సుపలం, మలయజ సతీలాం అంటూ యువత దేశం కోసం మేము సైతం అన్నట్లుగా అడుగులో అడుగేస్తు కదిలింది సైన్యం అన్నట్లుగా ముందుకు అడుగేశారు.. మేమంతా ఒక్కటే..మేమంతా ఒకే కులం.. అదే భారతీయులం అంటూ ప్రజలందరు అడుగులో అడుగేసి కదం తొక్కారు. ఫలితంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకల పండుగను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలలో నిర్వహించాలని ఆదేశించడంతో, అందులో మొదటి రోజు శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గ కేంద్రాల్లో ఉత్సవాలఘనంగా నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో 15వేల మందితో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి పల్లెపల్లెల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఉద్యోగులు, అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ఇతర పార్టీల నాయకులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై భారతజాతికి అందించే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథులు హాజరై దేశ చరిత్ర గురించి, దేశం కోసం పోరాడిన మహానీయుల గురించి మాట్లాడి వారిని స్మరించుకున్నారు.

- మిగతా 2లో



## చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తులు

- మత ఘర్షణలు సృష్టించి తెలంగాణను కబళించాలని ప్రయత్నిస్తున్న విచ్ఛిన్నకర శక్తులు
- సెప్టెంబర్ 17 విమోచన కాదు తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు
- విమోచన పేరిట సభలు జరపడం సరికాదు
- ఉత్సవాలు గర్వంగా గౌరవంగా ఉండాలే తప్ప గాయపరచొద్దు
- తెలంగాణలో భూములు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మతోన్మాద శక్తులను మధిర దరిదాపులకు రానివ్వొద్దు
- తెలంగాణ వజ్రోత్సవాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**మధిర, ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** నిజాం రాజ్యం నుంచి తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17 రోజును నిజాం నుంచి విమోచన వచ్చిందని మతం రంగు పూసి ఆనాటి గాయాలు అన్ని లేపి గుర్తు చేసి మరోసారి

- మిగతా 3లో



## తెలంగాణకు అమిత్ షా ఎందుకు వస్తున్నారు..?

- తెలంగాణకు కేంద్రం ఇచ్చిందేంతా..?
- భద్రాచలంలో వరదలోస్తే చిల్లిగవ్వ ఇవ్వని బీజేపీకి తెలంగాణలో ఏముంది
- అంబేద్కర్ పేరు పెడితే బండి సంజయ్ ఎగతాళి చేస్తారా..?
- తెలంగాణ బీజేపీ నేతలకు దమ్ముంటే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టించండి
- తెలంగాణ సాయుద పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యం
- చరిత్రను వక్రీకరించే వంకర బుద్దిని మార్చుకోండి
- నూతన సెక్రటేరియట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయం..
- పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నా..
- విలేకర్ల సమావేశంలో కేంద్రంపై ఫైర్ అయిన మంత్రి పువ్వాడ
- అంబేద్కర్, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి కష్టకాలంలో ఒక్క పైసా ఇవ్వని కేంద్ర మంత్రులు, అమిత్ షా తెలంగాణకు ఎందుకు వస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ

- మిగతా 3లో



## టి.ఆర్.ఎస్.తో పొత్తు తాత్కాలికమే

- ప్రజా సమస్యలపై రాజీలేదు
- పాఠ్యాంశంగా తెలంగాణ పోరాట చరిత్ర
- విలీన చరిత్ర కమ్యూనిస్టులదే
- ప్రమాదకరంగా మారిన గవర్నర్ వ్యవస్థ
- విలేకర్ల సమావేశంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** టి.ఆర్.ఎస్.తో పొత్తు తాత్కాలికమేనని టి.ఆర్.ఎస్. ప్రజా సమస్యలపట్ల సానుకూలంగా స్పందిస్తే పొత్తు కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. మట్టిమనుషులు మాన్యులే పోరాడి నిజాం నవాబుపై విజయం సాధించిన చరిత్రే తెలంగాణా సాయుధ పోరాటచరిత్ర అని ఈ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని కూనంనేని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల పేర్లు లేకుండా తెలంగాణ పోరాట చరిత్ర చెప్పగలరా అని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగిన విలేకర్ల సమావేధశంలో కూనంనేని మాట్లాడుతూ

- మిగతా 3లో









# గుండెల నిండా జనగణమన

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం నియోజకవర్గ కేంద్రంలోని ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, నగర కమీషనర్ అదర్శ్ సురబీ, అసిస్టెంట్ కమీషనర్ మల్లేశ్వరీ, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరైయ్యారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి హాజరైయ్యారు. పాలేరులో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, జాయింట్ కలెక్టర్ మదుసూదన్, సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్య, వైరాలో రాములు నాయక్, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలంలో పోడేం వీరయ్య, ఇల్లందులో బానోతు హరిప్రియా, జడ్పీచైర్మన్





కోరం కనకయ్య, కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీఫ్, ఎస్పీ వీనిత్ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది : మంత్రి పువ్వాడ

భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించినప్పటికి ఒక సంవత్సరం ఆలస్యంగా రాష్ట్రం సెప్టెంబర్ 17న స్వేచ్ఛా వాయువులు సాధించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజోత్సవాలలో భాగంగా శుక్రవారం 15 వేల మందితో నిర్వహించిన ర్యాలీని మంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, కళాశాలల విద్యార్థులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ వర్గాలతో నిర్వహించిన ర్యాలీ జెడ్పి సెంటర్ నుండి ఎస్ఆర్ అండ్ బిజీఎస్ఆర్ కళాశాల వరకు జాతీయ జెండాలతో, కొమ్ము డ్యాన్స్, డప్పు కళాకారుల నాట్యాలతో, తెలంగాణ నినాదాలతో సాగింది.

అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన వజోత్సవ సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సగర్వంగా గర్వపడేలా తలెత్తుకునేల జాతీయ సమైక్యత వజోత్సవాలను నిర్వహించుకోవడంతో పాటు భావితరాలకు ఈ రోజు విశిష్టతను తెలియజేయాలని అన్నారు. భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలోకి అడుగిడినదని, కాని హైదరాబాద్ సంస్థానం మాత్రం రాచరిక పాలనలోనె కొనసాగడంతో ఒక సంవత్సరం ఆలస్యంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందని, దీంతో రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య పాలనలోకి హైదరాబాద్ అడుగిడిందని తెలిపారు. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటకలోని ఎనిమిది జిల్లాలతో హైదరాబాద్ సంస్థానం దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రంగా నిలిచిందని, మద్రాసులో ఉన్న గుంటూరు, ఆంధ్ర ప్రాంతాలు తెలంగాణలో కలవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఆవతరించిదని, దీంతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో వెనకబడిపోయిందని తెలిపారు. తెలంగాణ ప్రాంత ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించుకోని రాష్ట్రాన్ని సాధించుకోవడంతో భారతదేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణా అగ్రభాగాన నిలిచిందని మంత్రి అన్నారు. తెలంగాణలో 24 గంటల నాణ్యమైన విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్, దళితబంధు, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో దేశంలోని మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజోత్సవాలను 3 రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జాతీయ సమైక్యత వజోత్సవాలను 3 రోజులపాటు ఘనంగా జరుపుకుంటామన్నారు. సెప్టెంబర్ 16 న జిల్లాలోని 5 నియోజకవర్గ కేంద్రాల్లో 15 వేల మందితో భారీ ర్యాలీలు నిర్వహించినట్లు, సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని, సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.రాబోయే తరాలకు గుర్తుండి పోయేలా వజోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, డిసీసీబీ చైర్మన్ జె. నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో దద్దరిల్లిన వజ్రోత్సవ వేడుక

తెలంగాణ ప్రాంతం భారతదేశంలో కలిసి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో వేలాది మందితో వజ్రోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి లోని జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అనంతరం జేవిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణ నుండి సిద్ధారం రోడ్ లోని ఎంఆర్ గార్డెన్, లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో డ్వాక్రా మహిళలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ,ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు , ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలతో, బతుకమ్మలతో,అమరవీరుల స్థూపం, స్వాతంత్య సమరయోధులు చిత్రాలతో శకటాలు, ఆటపాటల నడుమ పట్టణంలో జరిగిన వజ్రోత్సవ ర్యాలీ పండగ వాతావరణాన్ని తలపించింది. ర్యాలీ అనంతరం ఎంఆర్ గార్డెన్, లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ భోజన వసతిని ఏర్పాటు చేసారు. అంతక ముందు జరిగిన సభలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి పోరాడి 1947 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చి 75వ వసంతంలోకి ప్రవేశిస్తున్నామని అని దీనిని సమైక్యతగా గుర్తించి ఈ సమైక్యత ఉత్సవాలు జరపాటం జరుగుతుంది అన్నారు.కులం,మతం లేకుండా పేదరికమే గీటురాయిగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని అధరించాల్సిన అవసరం ఉందన్నారు.

## కూసుమంచిలో తరలివచ్చిన జనం

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కేంద్రంలోని కూసుమంచిలో తెలంగాణ జాతీయ సమైఖ్యాత వజ్రోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సుమారు 15వేల మంది ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, అధికారులు, సమాఖ్య సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కూసుమంచి మండల కేంద్రానికి చేరుకోగా, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్



జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పీహెచ్ సీ నుంచి గంగబండతండా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడి భారతదేశం కోసం పోరాటం చేసి అమరులైన వీరులను గుర్తు చేసుకున్నారు. భారతదేశం రావడం కోసం అనేక పోరాటాలు చేయాల్సి వచ్చిందని, వందలాధి మంది జీవితాలను ప్రాణంగా పెట్టి స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపించారని అన్నారు. వందలాధి మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగఫలితమే ఆగస్టు15న భారతదేశానికి స్వాత్రంత్యం వచ్చిందని, కానీ తెలంగాణకు నిజంగా పూర్తి స్థాయి స్వాతంత్రం వచ్చింది సెప్టెంబర్ 17 న మాత్రమేనని అన్నారు. అందుకే సెప్టెంబర్ 17న అధికారికంగా భారత స్వాతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.



# టి.ఆర్.ఎస్‌తో పొత్తు తాత్కాలికమే

(మొదటి పేజీ తరువాయి)

త్యాగాలు కమ్యూనిస్టులవని ప్రచారం మీకా అని ఆయన బీజేపీ సహా ఇతర పార్టీలను ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణ విలీనాన్ని కోరుకున్నా శాంతియుత పోరాటానికే పరిమితమైందని సాయుధపోరాట పిలుపు దగ్గర నుంచి చివరి అమరుడు వరకు త్యాగం మొత్తం కమ్యూనిస్టులదేనని ఆయన అన్నారు. 3వేల గ్రామాలను విముక్తిచేయడం జరిగిందని అమరుల త్యాగాలతో తెలంగాణనేల ఎరు పెక్కిందన్నారు. ఆర్.ఎస్.ఎస్. ను బహిష్కరించిన
వారు సర్దారు పటేల్, గాంధీని చంపిన వ్యక్తి ఆర్.ఎస్.ఎస్. గాంధీ పటేల్లతో బీజేపికి ఉన్న సంబంధం ఏమిటని కూనంనేని ప్రశ్నించారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్‌పై నాటి సాయుధపోరాటానికి పిలుపు నిచ్చిన రావినారాయణరెడ్డి, మఖ్దూం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నాలుగన్నర వేల మంది అమరుల స్మారకార్థం ఒక చారిత్రక మ్యూజియంను ఏర్పాటు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ కాకుండా కమ్యూనిస్టు ఐలమ్మగా పిలువాలని కూనంనేని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాపితంగా కమ్యూనిస్టుల ఏకీకరణ దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి కూడా కమ్యూనిస్టు నేపథ్యం ఉందని ఆయన తెలిపారు. ప్రజా క్షేత్రంలో ఎన్నికల పొత్తులు కేవలం ఒక ఎత్తుగడ మాత్రమే నని అన్నారు. ప్రజా సమస్యల పై రాజీలేదని సంఘటిత, అసంఘటిత పోడు, కౌలరైతుల సమస్యల పై వి.ఆర్.ఎలు, అగ్రిగోల్డ్ సహా ప్రతి సమస్య పైన స్పందిస్తామని, సమస్యపరిష్కారానికి పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. టి.ఆర్.ఎస్.తో పొత్తు తాత్కాలికమేనని టి.ఆర్.ఎస్. ప్రజా సమస్యలపట్ల సానుకూలంగా స్పందిస్తే పొత్తు కొనసాగుతుందన్నారు. శాసన సభలో ప్రాతినిధ్యం సాధించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. బీజేపీని దేశంలో ఓడించడం సాధ్యమేనని ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. గతంలో బలమైన కాంగ్రెస్ కూడా కొన్ని సందర్భాలలో ఓటమి చెందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బీజేపీ ఇప్పుడు మన ప్రథమ శత్రువు అని కూనంనేని స్పష్టంచేశారు. ప్రమాదకరంగా మారిన గవర్నర్ వ్యవస్థ గవర్నర్ వ్యవస్థకు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారిందని ఇది రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని కూనంనేని ఆరోపించారు.
తమిళ సై గవర్నర్‌గా కాకుండా బీజేపీ నాయకురాలిగా వ్యవహరిస్తున్నారు తెలంగాణ గవర్నర్ తమ పరిధిదాటి ప్రవర్తిస్తుందని ఆమెకు విధులు, బాధ్యతలు గురించి తెలియదన్నారు. గవర్నర్‌గా కాకుండా బీజేపీ నాయకురాలిగా వ్యవహరిస్తున్నదని, ఆమె రాజకీయాలు చేయదలుచుకుంటే రాజ్ భవన్ నుంచి బయటకు రావాలని కూనంనేని డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్ర తెలియకుండా అసందర్భంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆమె చరిత్ర తెలుసుకుంటే మంచిదని ఆసక్తివుంటే తెలంగాణ చరిత్ర పుస్తకాలు అందజేస్తామన్నారు. గవర్నర్ తీరు మారక పోతే ఆందోళన చేపడతామని అవసరమైతే రాజ్ భవన్ ముట్టడిస్తామన్నారు. సింగరేణి ఎన్నికల్లో సి.పి.ఐ అనుబంధ కార్మిక సంఘం ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్ సి.ఐని బదిలీ చేయాల్సిందే : భాగం హేమంత్ రావు**

ఖమ్మం రూరల్ సి.ఐ. శ్రీనివాసరావు వెంటనే బదిలీ చేయాలని లేనిపక్షంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్ సెటల్ మెంట్ల అడ్డాగా మార్చారని, అనుచిత వ్యాక్యలు చేస్తూ కించపరిచే విధంగా ఖమ్మం రూర్ సి.ఐ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. టి.ఆర్.ఎస్.నాయకులతో గంటల తరబడి స్టేషన్లోనే బాతాకాని వేస్తున్నారని బాధితులను పట్టించుకోవడం లేదన్నారు. భూకబాలను ప్రోత్సహిస్తున్నారన్నారు.
ఒక టి.ఆర్.ఎస్. నేత చేతిలో కీలు బొమ్మగా మారి కనీసం ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదన్నారు. స్టేషన్‌కు వెళ్ళిన సిపిఐ నాయకులను మీరు ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారు. ఫిర్యాదు చేసినందుకే తమ్మినేని కృష్ణయ్యను చంపారని వ్యాఖ్యానించడంతోపాటు, చంపిన వ్యక్తులను ఎందుకు చంపారని అడిగితే ఫిర్యాదు చేసినందునే 40 సార్లు పొడిచారని తెలిపారని, మీకు కూడా అదే పరిస్థితి ఎదురవుందని హెచ్చరించారంటే సి.ఐ ఎంతగా దిగజారి ప్రవర్తిస్తున్నాడో అవగతమవుతుందన్నారు. సి.ఐ. సతీమణి మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తుండగా ఇక్కడ సి.ఐ. శాంతిభద్రతలను కాపాడే అధికారిగా వ్యవహిరించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికే సి.పి.కి ఫిర్యాదు చేశామని, రేపు డి.జి.పి కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.నిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తులు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో మత ఘర్షణలు సృష్టించి రాష్ట్రాన్ని కబలించుకోవాలని మతోన్మాద శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం కేంద్రంలో జరిగిన తెలంగాణ వజ్రోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు జరిగిన పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ అధికారం




పొందడానికి చరిత్రను వక్రీకరించే విధంగా హైదరాబాదులో సభలు జరుపుతున్నారని మండిపడ్డారు. ఇది స్వాతంత్రం కాదు. విమోచన దినమని, ఆనాడు రజాకార్లు చేసిన అకృత్యాలకు, అరాచకాలకు మతం రంగు పూసి ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొట్టడానికి విచ్ఛిన్నకర శక్తులు చేస్తున్న ప్రయత్నాలను పోరాటాలకు వారసులైన మధిర గడ్డ బిడ్డలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాటం నడిపిన మధిర గడ్డ పరిసర ప్రాంతాల దరిదాపులకు మతతత్వ శక్తులను రానివ్వొద్దని విజ్ఞప్తి చేశారు. బ్రిటిష్ రాజ్యం నుంచి భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందన్నారు. అదేవిధంగా నిజాం రాజ్యం నుంచి సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు. ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు అయినప్పుడు సెప్టెంబర్ 17 స్వాతంత్రం దినోత్సవం కాకుండా ఇంకో పేరు పెట్టి ఉత్సవాలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ వజ్రోత్సవాలు గర్వంగా, గౌరవంగా ఉండాలి తప్ప ప్రజల మనసులను గాయాలు చేసే విధంగా ఉండొద్దని పేర్కొన్నారు. ఆనాడు జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులను, వారి వారసులను ఈ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా గౌరవించుకోవాలని తెలిపారు. దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు భూమి హక్కు కల్పించిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత జాగిర్దారులు పటేళ్లు పట్వారిలు భూస్వాముల వద్ద వేల ఎకరాలు ఉన్న భూమిని దున్నేవాడికే భూమి హక్కు కల్పించాలని 1952 సంవత్సరంలో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తెలంగాణ టెన్ న్సీ యాక్టు తీసుకొచ్చి మొట్టమొదటిసారిగా దేశంలో కాంగ్రెస్ భూ పంపిణీ చేసిందని గుర్తు చేశారు. దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే స్వాతంత్రం తీసుకువచ్చిందన్నారు. 60 ఏళ్ల తెలంగాణ కలను కూడా కాంగ్రెస్ పార్టీ నే నెరవేర్చిందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో మత ఘర్షణలు సృష్టించి తెలంగాణను కబళించడానికి మతోన్మాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అడ్డుకుంటుందన్నారు.


## విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుండా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.


# తెలంగాణకు అమిత్ షా ఎందుకు వస్తున్నారు..?

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెడతామంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎగతాళి చేసి మాట్లాడతారా..? చరత్రి గురించి తెలుసా..? బీజేపీ నాయకులకు అని మండిపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్‌కు జాతి నిర్మాత, మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, తెలంగాణ ప్రజలందరికీ ఇది గర్వకారణమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. నూతన సచివాలయం కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఖమ్మం తెరాస జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కేసీఅర్ చిత్రపటాలకు క్షీరభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళితుల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతను, బాబాసాహెబ్ పట్ల తనకున్న ఎనలేని గౌరవాన్ని సీయం కేసీఆర్ మరోసారి చాటిచెప్పారని తెలిపారు.




దళితుల అభ్యున్నతి కోసం దళితబంధు అనే గొప్ప పథకాన్ని తీసుకువచ్చి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశారని పేర్కొన్నారు.కుల మతాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, అయితే కొంతమంది పనిగట్టుకుని మతవిద్వేషాలను రెచ్చగొట్టడమే ధ్యేయంగా నాయకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 పేరిట కుట్రలు చేస్తున్నారని, చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.
పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని మేము డిమాండ్ చేస్తే.. ముందు మీరు పెట్టండి అని మాట్లాడిన బండి సంజయ్ ఎగతాళిగా మాట్లాడారని, తెలంగాణ సచివాలయం కు అంబేద్కర్ గారి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఅర్ పెట్టారు.. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌ని స్ఫూర్తిగా తీసుకుని పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని, హిందు, ముస్లిం, క్రిష్టియన్ లు ఇక్కడ బాయి..బాయి లు అని అన్నారు.
మహాత్ముడు అన్న మాటలు గంగ, జమునా, తహజీబ్ వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అని అన్నారు. యావత్ భారతదేశానికి ఆదర్శం కావాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని, కులాలు మతాలు పేరట రాజకీయాలు చేసే వారికి ఇక్కడి సంస్కృతి తెలియదన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో విచ్ఛిన్నానికి బిజెపి కుట్రలకు తెర లేపుతోందని, ఆ ఉచ్చులో తెలంగాణా సమాజం పడొద్దని మంత్రి పువ్వాడ విజ్ఞప్తి చేశారు. చరిత్ర తెలియని వారు వక్రీకరించి చెప్పే బాష్యాలు మనలో మనకు తగవులు పెట్టేందుకేనని ఆయన చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని అది యావత్ భారతదేశానికి చాటి చెప్పేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. హిందు, ముస్లిం, క్రిస్టియన్ లు ఇక్కడ సోదర భావంతో కలిసిపోయారని ఆయన చెప్పారు. 1948 లోనే ఇక్కడికి వచ్చిన మహాత్మాగాంధీ ఇక్కడి సంస్కృతి గురించి వర్ణిస్తూ గంగా, జమునా తహజీబ్ లకు హైదరాబాద్ రాష్ట్రం పెట్టింది పేరు అంటూ చేసిన వ్యాఖ్యలను మంత్రి పువ్వాడ గుర్తు చేశారు. అంతే గాకుండా ఇప్పటికీ ఇక్కడ అది రంజాన్ అయినా క్రిస్మస్ అయినా బతుకమ్మ, దసరాలు ఆయిన కలిసి మెలసి జరుపుకునే సంస్కృతి ఫరీడవిల్లుతుందన్నారు.అదే సంస్కృతి యావత్ భారతదేశానికి ఆదర్శంగా ఉండాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని ఆయన చెప్పారు. అందులో భాగమే వజ్రోత్సవ వేడుకలు అని ఆయన తెలిపారు.సహజ వనరుల భాగస్వామ్యంతోటే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.కలసి ఉంటేనే పురోగతిని సాధించవచ్చు అని గట్టిగా నమ్మే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నగరజు, సుడా చైర్మన్ విజయ్, బొమ్మెర రాంమూర్తి, తోగర భాస్కర్, చింతనిప్పు కృష్ణ చతన్య తదితరులు ఉన్నారు.

# తుడుందెబ్బ సభను జయప్రదం చేయండి

- తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి పిలుపు....

**మణుగూరు సెప్టెంబర్ -16 (విజయం న్యూస్):** ఈనెల 30న భద్రాచలంలోని సమ్మక్క, సారలమ్మ గిరిజన భవనంలో జరిగే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి ఆదివాసి లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు ఆదివాసుల జీవనం,



మనుగడ, హక్కులు, చట్టాలు ప్రమాదంలోకి నానాటికి నెట్టబడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన రాజకీయ కుట్రాల వల్ల ఆదివాసి ప్రాంతాలకు భవిష్యత్తు కాలంలో రక్షణ లేదనేది తేలిపోతుందన్నారు.

భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ భూభాగం మన రాష్ట్రంలో 17352 చదరపు కిలోమీటర్లు ఉండగా ఆదిమ తెగలు దట్టమైన అడవుల్లో గోదావరి నది పరివాహ ప్రాంతాల్లో అడవి ఆధారంగా జీవనం సాగిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో నాటి కాంగ్రెస్ పార్టీ కొన్ని భూములను పెండింగ్ క్లైమ్ గా పెట్టిందని అందులో మూడు లక్షల ఎకరాలకు పట్టాలు అందించలేదని, తెలంగాణ వచ్చాక న్యాయమైన అటవీ భూములపై అడవి శాఖ అధికారుల దాడులు అధికం అయ్యాయని, తప్పుడు కేసులు, పోలీస్ నిర్బంధం అయ్యాయని అన్నారు. హరితహారం జులుం విడిచి ఆదివాసి మహిళలను అర్ధనగ్నంగా లాక్కెళ్ళిన ఘనత వారికే టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. 140 జీవోలను తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని ఇచ్చిన హామీలు మాయమాటలు తప్ప నెరవేరవని ఈ జీవో వల్ల ఆదివాసులకు ఎటువంటి న్యాయం జరగదని ఎద్దేవా చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని లేనియెడల అదిలాబాద్ నుండి అశ్వరావుపేట వరకు ఆంధ్ర ప్రాంతాన్ని కూడా కలుపుకొని పోరాటాలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆంధ్రలో కలిసిన భద్రాచలం చుట్టుప్రక్కల గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని భద్రాచలం కు కనీసం డంపింగ్ యార్డ్ కూడా కరువైందని పేర్కొన్నారు . 2014లో పోలవరం పేరుతో మూడు లక్షల ఆదివాసులను జల సమాధి చేసి తెలంగాణను ఏర్పాటు చేశారని నేటికీ ఆదివాసులకు ఎటువంటి న్యాయం చేకూర్చలేదని ఆగ్రహించారు. భద్రాచలంలో జరిగే సభకు ఆదివాసి సంఘాలు, రాజకీయాలకు పార్టీలకు అతీతంగా రావాలని ఆదివాసి విద్యార్థి సంఘాలు, ఉద్యోగులు, మేధావులు, బావ స్వరూప్యమున్న సామాజిక సంఘ నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# డిసిహెచ్ఎస్‌గా డాక్టర్ రవిబాబు....

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** వైద్య నారాయణో హరి అనే నానుడిని నిజం చేస్తూ వైద్య సేవలు అందించిన డాక్టర్ జి.రవిబాబుకు తగిన గుర్తింపు లభించింది. ఆయన జిల్లా ప్రభుత్వ



ఆసుపత్రి డిసిహెచ్ఎస్ గా నియమిస్తూ కలెక్టర్ అంగీకరించారు. పలు సందర్భాల్లో కీలక బాధ్యతలు నిర్వహించి. విజయవంతంగా పూర్తి చేయడంతో గతంలోనూ ఉన్నతాధికారులచే ప్రశంసలు అందుకున్నారు. వైద్య సేవలతో ప్రశంసలు. 2016లో డాక్టర్ రవి బాబు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగంలో చేరారు. 2018 నుంచి ఆర్ఎంవోగా. జిల్లా సూపరిడెంట్ గాను విధులు నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు కోవిడ్ సమయంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ విబృభించిన సమయంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోవిడ్ రోగులకు మనకు కల్పించి. వారు ఆశవాహ దృక్పథంతో ఉండేలా చూశారు. ఎంతోమంది రోగులను కాపాడంతోపాటు మనాల సంఖ్యను చాలా తగ్గించారు. ప్రజల వైద్యుడిగా రవిబాబుకు మంచి పేరుంది. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎన్నో కష్టమైన ఆపరేషన్లు చేసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తనీ హరీష్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాత్రులతో ప్రశంసలు పొందారు. సమర్థతతో ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో కొత్త గుర్తింపును తెచ్చారు. ప్రస్తుత కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా డాక్టర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సేవలను సమర్థతను గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. జి.రవిబాబుకు నూతనంగా డిసిహెచ్ఎస్ బాధ్యతను అప్పగించారు. జిల్లాలోని భద్రాచలం, మణుగూరు, అశ్వరావుపేట, ఇల్లందు,బూర్గంపాడు, పాల్వంచ, ఏరియా ఆసుపత్రులను ఆయన పర్యవేక్షిస్తారు. డి సి హెచ్ ఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవిబాబును వైద్యులు, ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. పాల్వంచ ఆసుపత్రికి ఇకనుండి డాక్టర్ ముక్కంటి వెంకటేశ్వరరావు సూపర్డెంట్ గా కొనసాగుతారు.

# ఐఐటీ సీటు సాధించిన వైరా శాంతినగర్ విద్యార్థి కాకాటి భాను ప్రకాష్

- కాకాటి భాను ప్రకాష్ను సన్మానించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**వైరా సెప్టెంబర్ 16 ( విజయం న్యూస్):** ఐఐటి సీటు సాధించిన ఖమ్మం జిల్లా వైరా శాంతినగర్ ఎస్సీ కాలనీ కి చెందిన కాకాటి భాను ప్రకాష్ కు ఘన సన్మానం సీల్డ్ బహుకరించిన మాజీ ఐపీఎస్ అధికారి గురుకులాల మాజీ సెక్రెటరీ. బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ . ఖమ్మం జిల్లా వైరా శాంతి నగర్ కు చెందిన కాకా టి భాను ప్రకాష్ అనే విద్యార్థి తన చిన్నతనంలోనే తండ్రి కోల్పోయిన తనకున్న చదువుపై పట్టుదలతో పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి పాల్వంచలోని గురుకుల కళాశాల నందు ఇంటర్ పూర్తి చేసుకొని JEE అడ్వాన్స్ లో అత్యధిక మార్కులు సాధించి ఐఐటి సీట్ సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే గురుకుల కళాశాల విద్యార్థులు కూడా ఐఐటి సీట్లు సాధించగలమని నిరూపించిన భాను ప్రకాష్ ని పలువురు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశంసల వర్షం కురిపించారు.



# క్షౌర వృత్తిదారులు సమస్యలు పరిష్కరించాలి

**చంద్రుగొండ. సెప్టెంబర్ 16 ( విజయం న్యూస్):** క్షౌర వృత్తిదారులు సమస్యలు పరిష్కరించాలని చంద్రుగొండ నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కొలిపాక అప్పారావు (అభి) డిమాండ్ చేశారు. శుక్రవారం క్షౌర వృత్తిదారుల సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకుడు దండుగుల వెంకటి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ



క్షౌరవృత్తిదారులకు రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొనకొండ్ల వెంకట్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు దడిగుల మల్లేష్, రాసుకుండ నాగేశ్వరరావు, కడియాల వెంకన్న, కుదురుపాక నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, దడిగుల శ్రీనివాసరావు, కొలిపాక రామారావు, దడిగుల చిన్న వెంకట్, వెంకటేశ్వర్లు, కనకరాజు, తిరపతి రావు, జనార్ధన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యత వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** కొత్తగూడెంలో సమైక్యత వజ్రోత్సవా ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మరియు జిల్లా కలెక్టర్ అనుదీప్ మరియు జిల్లా ఎస్పీ మరియు జడ్పీ వైస్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్,



ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు,ఉర్దూ ఘర్ చైర్మన్ డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు, టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు విద్యార్థి, విద్యార్థులు, డీఎస్పీలు, సిఏలు, ఎస్పైలు, ట్రాఫిక్ సిఐలు, ఎస్ఐలు, ఎంఆర్ఓ లు, ఆర్డిఏలు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన రేగా కాంతారావు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16(విజయం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు బూర్గంపాడు మండలం ముసలిమడుగు రామాపురం గ్రామానికి చెందిన రొండ్ల చిన్న నాగేశ్వరరావు కి శుక్రవారం నాడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స పొందుతున్న వారిని విషయం తెలుసుకొని పరామర్శించి యోగక్షేమాలు అడిగి



తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు. ఈ సందర్భంగా అనంతరం రోడ్డు ప్రమాద బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కొత్త అధ్యాయానికి టిఎస్ఆర్టిసి శ్రీకారం

**మణుగూరు డిపో లో ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ**

**డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు.**

**మణుగూరు, సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలో ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఒక గొప్ప మార్పుకు శ్రీకారం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఉద్యోగులందరికీ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం సంస్థ ఆదాయాన్ని ఏ విధంగా పెంచుకోవాలి ప్రజా సంబం ధాల మెరుగుదల మొదలైన అంశాలలో నిష్ణాతులైన వారిచే శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఉద్యోగులు తమ ఖాళీ సమయాల్లో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ అడ్వకేట్స్ వైద్యులు వివిధ రంగాల ప్రముఖులను పిలిపించి శిక్షణ కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుంది అన్నారు.

# కమ్యూనిస్టులు లేకపోతే రాచరిక పాలన కొనసాగేది...

- **తెలంగాణ పోరాటంలో బిజెపికి సంబంధం లేదు...**
- **సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య**

**మణుగూరు సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వర్గ పోరాటం నిర్వహించింది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులు లేకపోతే రాచరిక పాలన కొనసాగిదని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా జరిగిన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ 225 సంవత్సరాల నిజాం పాలనకు చరమగీతం పాడింది కమ్యూనిస్టులేనని అన్నారు కమ్యూనిస్టులు లేకపోతే రాజరిక పాలన కొనసాగేది అన్నారు దున్నేవాడికి భూమి పదివేల ఎకరాలు పంచిందన్నారు వెట్టి చాకిరి నిర్మూలనకు ఉద్యమం నిర్వహించిందన్నారు వీర నారి ఐలమ్మ వీరత్వం దొడ్డి కొమరయ్య బలిదానంతో సాయుధ పోరు మరింత ఉధృతమవడంతో నిజాం ప్రభుత్వం నిషేధం విధించింది




అన్నారు ఆయుధాలు సమకూర్చుకోవడం శత్రువుపై దాడులు చేస్తుండడంతో భూస్వాములు ఊర్లను వదిలి పట్టణాలు పట్టారన్నారు. గత్యంతరం లేక భారత ప్రభుత్వానికి నిజాం నవాబు లొంగిపోయారని గుర్తు చేశారు నెహ్రూ సైన్యం విలీనం పేరుతో కమ్యూనిస్టు నాయకులను ఊచ కోత కోషాయని అన్నారు దేశ స్వాతంత్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపికి సంబంధం లేదన్నారు బిజెపి ఆర్ఎస్ఎస్ విముక్తి విమోచన అంటూ గావు కేకలు పెడుతున్నారన్నారు ముస్లింల నుండి హిందువులకు విముక్తి జరిగిందని కొత్త వాదనను ఎత్తుకున్నారన్నారు నాటి పోరాటంలో ఎలాంటి సంబంధం లేని బిజెపి నేడు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు మతపరంగా రెచ్చగొడుతున్నారన్నారు సాయుధ పోరాటానికి వక్ర భాష్యాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు నాటి నైజాం పాలనకు నేటి బిజెపి పాలనకు తేడా లేదన్నారు నైజాం ప్రభువు భూస్వాములకు భూములు పంచిపెడితే నేడు కేంద్రంలోని బిజెపి కార్పొరేట్లకు దేశ సంపదలను కట్టబెడుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న విమోచన దినంగా ప్రకటించడం హాస్యాస్పదమన్నారు తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కొడిశాల రాములు, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, నాయకులు ఉప్పతల నరసింహారావు, తోట పద్మ, వై నాగలక్ష్మి, మాచారపు లక్ష్మణరావు, పల్లపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల సందర్భంగా మణుగూరులో భారీ ర్యాలీ

- **తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల భారీ ర్యాలీలో పాల్గొన్న. తెలంగాణ రాష్ట్ర విప్ రేగా కాంతారావు .**
- **జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా మణుగూరు పట్టణంలో జాతీయ జెండాలతో నియోజకవర్గ భారీ ర్యాలీ...**
- **వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు**



**మణుగూరు సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** సెప్టెంబర్ 16 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఌ% పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించారు



వేలాదిగా తరలివచ్చిన ప్రజలు విద్యార్థులు జాతీయ జెండాలు చేతపట్టుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వజ్రోత్సవంలో భాగంగా నేటి నుంచి మూడు రోజులపాటు కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన దశల వారి ఉద్యమంలో భాగంగా మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రదాత సీఎం కేసీఆర్ కి మాత్రమే దక్కుతుంది అన్నారు, మరి 2014 నాటికి అట్టడుగునా ఉన్న తెలంగాణ నేడు దేశానికి ఆదర్శంగా ఎదిగిందని తెలియజేశారు, ఎన్నో కుట్రలను అవమానాలను దాటుకొని నేడు ప్రత్యేక రాష్ట్రం తేవడం మాత్రమే కాదు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబాల్లో ప్రతి పౌరుడు ఏదో ఒక రకమైన సంక్షేమ పథకం ద్వారా తన యొక్క ఇబ్బందులను పోగొట్టుకొని సుఖంగా శాంతియుతంగా జీవించడానికి తమ జీవితాలను సుగ మనం చేశారు, మన గౌరవం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ , కుల మతాలు అని వివక్షత లేకుండా బంధుత్వంతో సోదర భావంతో తెలంగాణ సమాజం శాంతియుతంగా జీవిస్తున్న సందర్భంగా ఈ యొక్క శాంతియుత జీవనం ఇలాగనే కొనసాగాలని. అందులో భాగంగానే మరి నేడు సెప్టెంబర్ 17 కార్యక్రమాన్ని తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ దినంగా అభివర్ణిస్తూ జాతీయత ఉట్టిపడేలా ఇటువంటి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలియజేశారు, తెలంగాణలోని ఆదివాసి గిరిజన తెగల సమగ్ర అభ్యున్నతికి, సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు, సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఆదివాసి గిరిజనుల సాంస్కృతి పరిరక్షణకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు, ఇప్పటికే ఆదివాసి సమరయోధుడు కొమరం భీం, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజుల జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు, ఆదివాసి గిరిజనుల ఆత్మగౌరవ ప్రతీకలుగా ప్రత్యేక భవనాలు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని బంజారాహిల్స్ లో రూ. 24 కోట్ల 68 లక్షల వ్యయంతో కొమురం భీం కొమురం భీం ఆదివాసి భవన్ తోపాటు రూ. 24.43 కోట్ల వ్యయంతో సేవాలాల్ బంజారా భవనాలను ఆధునిక వసతులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందని అన్నారు, ఈ భవనాలను సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రేపు ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# దేవుడా మాకు దిక్కెవరంటున్న ప్రజలు....

- **అవార్డుల పంట- రోగులతంట.**
- **మణుగూరు ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువు.**
- **పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.**

**మణుగూరు సెప్టెంబర్ 16( విజయం న్యూస్):** సామాన్యులకు,పేదలకు ప్రభుత్వ ఆసుపత్రి లే దిక్కు, అలాంటి సామాన్య ప్రజలు వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి వస్తే కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఎమర్జెన్సీ కేసుల విషయంలో కరెంటు పోతే కనీసం జనరేటర్ సదుపాయం లేదు. అన్ని సౌకర్యాలు కల్పించాం లక్షలు మంజూరు చేసాం అని అధికార పార్టీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారు. కనీసం



సెలైన్ బాటిల్ కూడా ఆసుపత్రిలో నిలువ లేవు. సిబ్బంది కొరత స్పష్టంగా ఉంది. అర కొర సిబ్బందితో వెళ్లదీస్తున్నారు. పేషెంట్లకు



సంబంధించిన రక్త పరీక్షలు కూడా బయట రక్త పరీక్షా కేంద్రాల్లో పేరు ఉన్న పరీక్షా కేంద్రానికి కమిషన్ కోసం కక్కుర్తి పడి పంపుతున్నారు. రక్తపరీక్షల కోసం ఒక్కొక్క రోగి నుండి 1000 రూపాయలు నుండి 2000 రూపాయల వరకు బయట రక్త పరీక్ష కేంద్రాలకు సమర్పించుకుంటున్నారు .ఇదేనా బంగారు తెలంగాణ పేదల రక్తాన్ని డబ్బులుగా మార్చి పీల్చి పిప్పి చేస్తున్న డాక్టర్లు. కమిషన్ల కోసం ఉన్నవి లేనివి అన్ని పరీక్షలు చేసి పేద ప్రజల జేబులకు చిల్లులు వేస్తున్నారు. వైద్య సిబ్బంది ఉదయం 11 గంటలకు వచ్చి మధ్యాహ్నా ఒంటిగంట రెండు గంటల లోపే విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్తున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన రోగులు వైద్య సిబ్బంది లేక ప్రైవేట్ ఆసుపత్రిను ఆశ్రయిస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటలు దాటితే ల్యాబ్ టెక్నీషియన్స్ ఉండడం లేదు. ధైర్యం చేసి హాస్పిటల్ కి వచ్చిన. అంతంతమాత్రంగానే వైద్య సేవలు అందిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి మౌలిక వసతులు కల్పించాలని పూర్తిస్థాయిల సిబ్బందిని నియమించి విధులు నిర్వహించేల చర్యలు తీసుకోవాలని .కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణు మండల ఉపాధ్యక్షులు పాపారావు, ఎండి షకిల్, ఎస్టిసి అధ్యక్షుడు కిషన్ నాయక్ ,సెక్రటరీ కుంజా రమేష్, ఇర్ఫా వంశీ ,సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు..



# రూరల్ సిఐపై సిపికి ఫిర్యాదు

- హత్యలను ప్రోత్సహించేవిధంగా మాట్లాడుతున్నారని ఆరోపణ

**ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** ఖమ్మం రూరల్ సిఐ శ్రీనివాసరావుపై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శుక్రవారం ఖమ్మం సిపి విష్ణు ఎస్ వారియర్ కు ఫిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా సీపీఐ కార్యకర్తల పట్ల సిఐ కక్షపూరిత వైఖరిని అవలంభిస్తున్నారని, ఒక పక్షానికి వత్తాసు పలుకుతూ ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిని బెదిరిస్తున్నారని సీపీఐ ప్రతినిధి బృందం సిపికి తెలియజేసింది. ఆది నుంచి సిఐ తీరు వివాదాస్పదంగానే ఉందని వారు తెలిపారు. సిపి విష్ణు ఎస్ వారియర్ ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించినట్లు సిపిఐ నేతలు తెలిపారు. సిఐ వైఖరిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. సిపిని కలిసిన అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రూరల్ సిఐ అనుచిత ప్రవర్తన వివాదాస్పద వ్యాఖ్యలు, పక్షపాత వైఖరిపై సీపీకి ఫిర్యాదు చేశామని త్వరలో రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులను, హెూంమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. సిపిని కలిసిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా తదితరులు ఉన్నారు.

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుపై ఖమ్మం పోలీసుల కేసు..**

ఖమ్మం రూరల్ సీఐ శ్రీనివాస్ రావు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పై ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కూనంనేనితోపాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావుపైనా ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్ లో ఖమ్మం రూరల్ సీఐపై కూనంనేని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఐ నీతోలు తీస్తామని, బట్టలిప్పి కొడతామని, పారిపోయే వరకు పోరాటం చేస్తానే ఉంటామని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఘాటుగా స్పందించిన సీఐ శ్రీనివాస్ రావు ఉన్నతాధికారులకు తమ గోడను చెప్పినట్లు తెలుస్తోంది. కాగా విచారణకు ఆదేశించించిన ఉన్నతాధికారులు అసభ్యప్రవర్తణ చేసింది నిజమేనని భావించారు. దీంతో ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బెదిరించడం, దూషించడం, యూనిఫామ్ సర్వీస్ అధికారిపై ఇష్టానుసారంగా మాట్లాడటం వంటి అభియోగాలపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. క్రైమ్ నెంబర్ 306/22 ద్వారా ఐపీసీ 505 (1), (బి), (2), 294, 506 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ఆదివాసీ, బంజారా ఆత్మ గౌరవ భవనాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

**కూసుమంచి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఆదివాసీ, బంజారా ఆత్మగౌరవ భవనాలను సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించుకోబోతున్న సందర్భంగా ఆదివాసీ, గిరిజనులు లక్షలాదిగా తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుడు, తెరాస జిల్లా సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.



బంజారా భవన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా అత్యంత విలువైన బంజారాహిల్స్ లో బంజారా, ఆదివాసి ఆత్మగౌరవ భవనాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. గిరిజన ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని పునరుద్ఘాటించారు. గిరిజనుల పోడు భూముల సమస్య త్వరలోనే తీరుతుందని, గిరిజన రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి కేసీఆర్ తీపి కబురు అందిస్తారని ఆకాంక్షించారు. బంజారా, ఆదివాసి ఆత్మగౌరవ భవనాలు నిర్మించి మనల్ని గౌరవించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రుణపడి ఉండాలని రేపు జరగబోయే సభను ప్రతి గొండు, కోయ గూడాల నుండి ప్రతి లంబాడి తండాల నుండి యావత్ తెలంగాణ గిరిజన జాతి కలిసివచ్చి విజయవంతం చేయాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ అంటేనే పోరాటాల పురిటగడ్డ : ఎమ్.ఎల్.ఎ మెచ్చా

- రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో దేశానికి దిక్సూచిగా ప్రయాణిస్తున్నాము.
- భారీ ర్యాలి నిర్వహణ
- ఘనంగా సమైక్యత వజ్రోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట:** తెలంగాణ అంటేనే పోరాటాల పురిటగడ్డ అని తెగువకు వెనకాడని నైజం ఉన్నవారే తెలంగాణ ముద్దుబిడ్డలని అన్నారు అశ్వారావుపేట ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 75వ సమైక్యత వజ్రోత్సవాల భాగంగా జరిగిన సభాకార్యక్రమం లో ముఖ్యాతిధిగా పాల్గొని ప్రసంగించారు. 1947 సంవత్సరంలో భారతానికి స్వతంత్రం సిద్ధించినప్పటికీ తెలంగాణ మాత్రం రజాకార్ల నిర్బంధంలో అల్లాడిందని నాటి సాయుధ పోరాట వీరుల త్యాగాల ఫలితం, సర్దార్ వల్లభాయ్



పటేల్, 1948 సెప్టెంబర్ 17న మిలిటరీ యాక్షన్‌తో నిజాం రాజు తలొగ్గి సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసారన్నారు. ఉద్యమాలు మన గడ్డకు కొత్త కాదని తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో కలిపినప్పటి నుండి హక్కుల కోసం కొట్లాడుతూనే ఉన్నామని, సీఎం కేసీఆర్ సారాధ్యంలో తెలంగాణను సాధించు కొన్నామన్నారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో దేశానికి దిక్సూచిగా ప్రయాణిస్తున్నామన్నారు. అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్, రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు అన్నారు. ప్రతి ఇంటికి ప్రతి ఒక్క పథకం ఏదో ఒక రూపంలో అందుతుందని తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి ఇంట ఆనందోత్సాహం నింపిన ఘనత టి.అర్.ఎస్ కే దక్కిందన్నారు. జిల్లాలో నియోజకవర్గం అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో



ముందుందన్నారు. ఇటీవలే 70 కోట్లతో అభివృద్ధి కి ప్రతిపాదనలు ఇచ్చామన్నారు. ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పోడు భూముల పరిష్కారానికై అడుగు ముందుకు వేసి జి.వొ ఇచ్చారని, సమన్వయ సమావేశాల ద్వారా త్వరలొ పరిష్కారానికి క్రుషి చేస్తామన్నారు. పిలుపు మేరకు బారి సంఖ్యలో తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఉత్తమ రైతుగా అవార్డు పొందిన రైతు అంకత ఉమామహేశ్వరరావును శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్ధనీ విద్యర్దుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ముందుగా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో రింగ్ సెంటర్ నుండి స్దానిక వ్యవసాయ కళాశాల వరకు 5 వేల మందితో బారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు, అనాధికరులు, ప్రజా ప్రతినిదులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయిదు మండలాల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ఆనదికారులు, సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎల్పీ నేత పట్టుదలతోనే అంబేద్కర్ పేరు నామకరణం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభాషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** ఎంతో ముందు చూపు ఉన్న సీఎల్పీనేత భట్టి విక్రమార్క ప్రతిపాదనతోనే సీఎం కేసీఆర్ స్పందించి నూతనంగా నిర్మాణం చేస్తున్న సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నామకరణం చేస్తున్నారని, అందుకు దళిత, బహుజనుల పక్షాన నిలబడిన నాయకుడి పేరును నామకరణం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కాంగ్రెస్ సంజీవరెడ్డి భవనములో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్ష బృంద చిత్రపటానికి పాలాబిషేకం శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనములో జిల్లా కాంగ్రెస్ కమిటి అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అద్యక్షులు మహ్మద్ జావేద్ ఆద్వర్యంలో అసెంబ్లీలో నూతన పార్లమెంటు భవనానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు నామకరణం చేయలనేటువంటి అంశాన్ని లేవనెత్తి ఆ అంశంపై చర్చ జరిగి ఏకగ్రీవముగా తీర్మానము చేసిపంపించటానికి అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు నామకరణం చేయలనే ఆలోచన కలుగజేసినందులకు అసెంబ్లీలో చర్చించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్ష బృంద చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించి, దన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా ఓబిసి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, పల్లెబోయిన భారతి చంద్రం, వడ్డే నారాయణరావు, సయ్యద్ హుస్సేన్, మూడుముంతల గంగరాజు యాదవ్, గజ్జెల్లి వెంకన్న, మంగీలాల్,



నున్నా కృష్ణయ్య, ఖమ్మం నగర ఓ బి సి నాయకులు బాణాల లక్ష్మణ్, ఏలూరు రవికుమార్, కిలారి అనిల్ కుమార్, సుదీర్, కాళంగి కనకరాజు, సంపటం నరసింహారావు, తూములూరి లక్ష్మీనరసింహారావు, లింగయ్య గడ్డం వెంకటయ్య, సాదు శంకర్, యాసబోయిన శ్రీశైలం, యస్ కె జహీర్, బాలాజీ నాయక్, గజ్జి సూర్యనారాయణ, యస్ కె రజి, బండి నాగేశ్వరరావు, అన్వేష్ గౌడ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, మహమూద్, గాదర్ బాబు, యాకేశ్వరరావు, తలారి నాగభూషణం, అమరనేని బాబూరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

## ఎరువుల షాపులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**కూసుమంచి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** కూసుమంచి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని, ప్రతిరోజు జరిగే విక్రయాలు రిజిస్టర్లో అప్డేట్ చేయాలని, ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల గోడౌన్ ను మరియు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, కూసుమంచి విజయ చంద్ర, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, టెక్నికల్ ఏవో అరుణ పాల్గొన్నారు.

### వరుస దొంగతనాల నేపథ్యంలో...

## జాగ్రత్తలు తీసుకోండి

**అశ్వారావుపేట సెప్టెంబరు 16( విజయం న్యూస్):** అశ్వారావుపేటలో ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాల నేపథ్యంలో అశ్వారావుపేట పోలీస్ శాఖ ఓ ప్రకటనలో



కొన్ని జాగ్రత్తలు తెలిపి పోలీస్ వారితో సహకరించమని కోరింది. పట్టణంలో అలానే మండల పరిధిలో గత కొన్ని రోజుల నుండి వరుస దొంగతనాలంజరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడు తున్నట్లు ఎస్.ఐ చల్లా అరుణ తెలిపారు..

కఠిన చర్యల్లో భాగంగా పట్టణంలో అలానే మండల పరిధిలో ఎవరైన అపరిచిత ,అనుమానస్పద వ్యక్తులు కనపడితే పోలీస్కి సమాచారం ఇవ్వమని కోరారు. అలానే పట్టణంలో యువకులు అర్ధరాత్రి సమయంలో మీ మీ బజారులో కొంత మేర గస్తీ కాయమని విజ్ఞప్తి చేసారు.ఏదైనా అవసరం నిమిత్తం మీరు బయట ప్రాంతాలకు వెళ్తే మీ పక్క ఇళ్లల్లోగాని,పోలీస్ స్టేషన్ లలో చెప్పి వెళ్లాలని సూచించారు.అర్ధరాత్రి పూట తలుపులు తెరవటం వంటి పనులు చేయవద్దని కోరారు.

## బాధిత కుటుంబానికి అండగా తెరాస నేతలు

**కారేపల్లి సెప్టెంబర్16 (విజయం న్యూస్):** కారిపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన అజ్మీర వీరన్న ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ తనయుడు తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ సూచన మేరకు శుక్రవారం బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు (500)రూపాయలు ఆర్థిక సహాయం, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న (50)కేజీల బియ్యం,



గుట్టకింద గుంపు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సింగరేణి మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ పాషా (50) కేజీల బియ్యం, భాగ్యనగర్ తండా ఉపసర్పంచ్ గుగులోత్ జానకి రాంకిషన్ (1000) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయక్, మండల మీడియా కో ఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, స్థానిక నాయకులు బానోత్ రాందాస్, యువజన నాయకులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మోసపూరిత ప్రకటనలు, చెత్తవాగుడును ఖండించండి!

- ఖమ్మంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభం
- సభలో పోతినేని సుదర్శన్ రావు

**ఖమ్మం, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. బాంచన్ దొర అనే వారితో బందూకులు పట్టించి మూడువేల గ్రామాలను విముక్తి చేయించారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు స్వాధీనం చేసారు. జాగిర్దారు, జమీందారు నైజాం దుశ్చర్యలను, రజాకార్ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడి 4,000 మంది బలిదానాలు అయిన చరిత్ర కమ్యూనిస్టులదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు ప్రారంభించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర తెలుసుకోకుండా ఆ పోరాటాన్నే వక్రీకరించి మాట్లాడడం బీజేపీకి సరైందికాదని, ఇలాంటి తప్పుడు ప్రకటనలు, చెత్తవాగుడు మానుకోవాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. టీవీ9లో బిజెపి నాయకుడు ప్రకాష్ రెడ్డి "కమ్యూనిస్టులు- రజాకార్లు కలిసి సభ జరిపారని, దానికి రాజ బహదూర్ గౌర్ హాజరయ్యారని, నైజాం రాష్ట్రం ప్రత్యేకంగా ఉండాలని అతను డిమాండ్ చేసినట్లు" తప్పుడు మాటలు మాట్లాడినారు. బ్రిటిష్ వారికి మరియు రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గాడ్సే వారసత్వమైన బిజెపికి లేదు. రాచరిక వ్యవస్థను గొప్పగా చెప్పుకుంటూ, చత్రపతి శివాజీ లాంటి వారికి మతం రంగు పులుముతూ, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరియు తెలంగాణ విలీనాన్ని వక్రీకరిస్తున్నారు. బిజెపి ది దేశ భక్తి కాదని,దేశ ద్రోహ చరిత్ర అని, మతతత్వ బిజెపిని తరిమికొట్టేందుకే టిఆర్ఎస్ కు మద్దతు అని తెలిపారు. పార్టీ జిల్లా



కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, బైరాన్పల్లి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని డిమాండ్ చేశారు. మునుగోడులో మతతత్వ బీజేపీ గెలవకూడదనే ఉద్దేశంతోనే టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, మనువాదాన్ని ముందుకు తెస్తూ చరిత్రపై ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్న బీజేపీ చర్యలను విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గుర్తించాలని, తీవ్రంగా ఖండిరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్,విష్ణు వర్ధన్,పిన్నింటి రమ్య, కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు కేసీఆర్‌ను గుండెల్లో ఉంచుకోవాలి

- యూనిట్స్ మీద దళిత బందు లోగో ను తొలగించరాదు.
- దళిత బంధు యూనిట్లను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ.

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 16(విజయంన్యూస్):** దళితులు సమాజంలోని అన్ని వర్గాలతో సమానంగా ఎదిగి ఆర్థిక పరిపుష్టిని సాధించాలనే సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, తమ గుండెల్లో ఉంచుకోవల్సిన మహనీయులు కేసీఆర్, అంబేద్కర్ ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.



రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో మంజూరైన యూనిట్స్‌ను మండల కేంద్రంలోని స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ ప్రాంగణంలో ఆయా యూనిట్స్ లబ్దిదారులకు శిక్షణ అనంతరం యూనిట్స్(జేసీబీ) లను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో అనేక దశాబ్దాలుగా దళితులు వివక్ష ఎదుర్కొంటున్నారని, వారి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 25% సబ్సిడీ అందించేవారని, తెలంగాణ రాష్ట్రంలో యూనిట్ల వారిగా 60% నుంచి 90% సబ్సిడీ పెంచినప్పటికి బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేసే వారు కాదని మంత్రి పేర్కొన్నారు. దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు ఎలాంటి బ్యాంకు లింకేజ్ లేకుండా 100% సబ్సిడీ తో రూ.10 లక్షలు ప్రతి దళిత కుటుంబానికి అందించాలని సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని మంత్రి అన్నారు. దేశ వ్యాప్తంగా దళితుల పరిస్థితి బాగా లేదని, కేవలం సీఎం కేసీఆర్ మాత్రమే చిత్తశుద్ధితో దళిత బంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టారని, దళిత బంధు విజయం దేశానికి మార్గదర్శకం చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే అవకాశాన్ని పూర్తి స్థాయిలో లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ దళిత బంధు దేశానికే ఆదర్శమని, యావత్ దేశంలోనే ఎక్కడ ఇలాంటి పథకం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా కొలువు దీరినా ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల కోసం తీసుకువచ్చిన



పథకం మచ్చుకైనా ఉందా అని ప్రశ్నించారు.రాజ్యాంగ నిర్మాణ కర్త అంబేద్కర్ స్ఫూర్తితోనే ఇంత అద్భుతమైన పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు.అయితే ఆయా యూనిట్స్ మీద దళిత బంధు లోగో ఉంటుందని దానిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించకుడదని కోరారు.మన గుండెల్లో ఉండవలసిన వ్యక్తులు ఇద్దరే అని వారు కేసీఅర్, అంబేద్కర్ అని అన్నారు. దేశంలో బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో నీళ్లు లేక, కరెంటు లేక, ఉద్యోగాలు, ఉపాధి లేక అన్నమోరామచంద్ర అని అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఏం చేయాలో కేంద్రం యోచించాలని హితవు పలికారు. అనంతరం సుడా పార్క్ ను పరిశీలించారు. బండ్ లో చేరిన నీటిని పరిశీలించారు. క్రమం తప్పకుండా పార్క్ నిర్వహణ చేయాలని, చెట్లకు నీరు అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీ,పీ. గౌతమ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఏలూరి శ్రీనివాస్, ఆర్టీవో కిషన్ రావు, జడ్పీటీసీ ప్రియాంక తదితరులు ఉన్నారు.

## ఇంజనీర్స్ డే సందర్భంగా దుస్తుల పంపిణీ

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని బిటిపిఎస్ ఇంజనీర్ల దుస్తులు పంపిణీ కార్యక్రమం.

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 16(విజయం న్యూస్):** ఇంజనీర్స్ డే సందర్భంగా బి టి పి ఎస్ఇంజనీర్స్ మణుగూరు. మండలం రామాను జారం పంచాయతీ పరిధిలోని పెద్దిపల్లి గ్రామానికి చెందిన 45 గొత్తికొయ కుటుంబాలకు



అలాగే అశ్వాపురం మండల పరిధిలోని మానవీయుల వృద్ధాశ్రమంలోని 15 మంది వృద్ధులకు బి టి పి ఎస్‌సి ఈ బిచ్చన్న సహకారంతో బిచ్చన్న చేతుల మీదగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరేషం ,మురళి మోహన్ ,జి. శ్రీనివాస్, రవీందరరావు, దివాకర్ మరియు ఏడీలు, ఏఈలు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యం బీఎస్పీతో సాధ్యం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం శుక్రవారం పాతర్లపాడు గ్రామం స్టేజి వద్ద బీఎస్పీ పార్టీ గద్దె ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు రాష్ట్రంలో బహుజన రాజ్యం స్థాపించేందుకు బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ప్రజలు కలిసి రావాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరరావు శుక్రవారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజీలో నూతనంగా నిర్మించిన పార్టీ గద్దెను ఆవిష్కరించారు. అనంతరం పాలేరు సెంబ్లీ ఇంచార్జ్ బుర్ర ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అల్లిక మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజనులంతా ఏకమై బహుజన రాజ్య స్థాపనకై కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీలో పలు కుటుంబాలకు పార్టీ కండవల కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఎస్పీ పార్టీ మండల నూతన కన్వీనర్ గా చాంద్ సాహెబ్ వేదికపై ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే గురుమూర్తి,పీసీ వీరస్వామి,మహిళ నాయకురాలు మంజుల,రజిని నాయక్,అనిత, పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్,కిరణ్,కె.శ్రీనివాస్,మండల మండల కన్వీనర్ పోలెపొంగు మల్సూరు, నాయకులు బాబు,వెంకన్న,రమన్,బిక్కు నాయక్.తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీలో ఫ్రూట్ అన్లోడింగ్ నిలిపివేత

**అశ్వారావుపేట సెప్టెంబరు 16( విజయం న్యూస్):** పామ్ ఆయిల్ గెలలు ఫ్యాక్టరీల సామర్థ్యానికి మించి గెలలు ఎక్కువగా వస్తున్న తరుణంలో ఆదివారం, సోమవారం మరియు మంగళవారం నాడు అనగా సెప్టెంబర్ 18,19, 20 వరకు అశ్వారావుపేట మరియు అప్పారావుపేట ఫ్యాక్టరీలలో ఫ్రూట్ అన్లోడింగ్ నిలిపివేయడం జరుగుతుందని అశ్వరావుపేట ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మేనేజ్ మెంట్ ఓ ప్రకటనలో తెలియ చేసింది. రైతు సోదరులు సహకరించాలని ఆ ప్రకటనలో అభ్యర్ధించింది. సెప్టెంబర్ 21 బుధవారం రోజు నుండి యధావిధిగా రెండు ఫ్యాక్టరీలకు గెలలు సరఫరా చేయాలని పిలుపు నిచ్చింది..

# పలు కుటుంబాలకు నామ పరామర్శ

**ఖమ్మం, సెప్టెంబర్ 16 :** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిర నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి పర్యటించి, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మధిర 20వ వార్డు కౌన్సిలర్ ముత్తవరపు రాణి ఇంటికెళ్ళి, మృతురాలి భర్త





ప్యారీని, వారి ఇద్దరి కుమారులు, ఇతర కుటుంబ సభ్యులతో నామ మాట్లాడి, సానుభూతి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నామ , వద్దిరాజు రవిచంద్ర మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, స్థానిక ప్రజా ప్రతినిధుల, నాయకులు పాల్గొన్నారు. అంతకముందు మధిర మండలం దేశినేనిపాలెంలో మృతి చెందిన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలేటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సోయాబ్ ఉల్లాఖాన్‌కు పాలాభిషేకం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో శుక్రవారం తెలంగాణ విమోచన పోరాట చారిత్రిక నేపథ్యంలో నాటి నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకం గా వీరులను స్మరిస్తూ నాటి పోరాట స్ఫూర్తి కేంద్రాల సందర్శించి అమరుల త్యాగాలకు నివాళులు అర్పించే కార్యక్రమం లో భాగంగా బీజేపీ నాయకులు తిరుమలయాపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో నిజాం నవాబు కు వ్యతిరేకం గా రచనలు రాసి రజాకార్ల చేతిలో అసువులు బాసిన తొలితరం పాత్రికేయుడు సోయబ్ ఉల్లాఖాన్ విగ్రహం కు నివాళులు అర్పించారు. షోయ సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలం సుబ్లేడు కావడం తో 2018 లో ఆయన విగ్రహన్ని బీజేపీ ఆధ్వర్యంలో సుబ్లేడు గ్రామంలో ప్రతిష్టించారు. నివాళులు అర్పించే కార్యక్రమంకు ముఖ్య అతిదిగా హాజరు ఐన హనుమకొండ మాజీ శాసన సభ్యులు ధర్మారావు మాట్లాడుతూ కెసిఆర్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరణ చేస్తున్నాడని తెలంగాణ విమోచన దినోత్సవం ను విలీనం అని నాటి స్వాత్రంత్ర సమర యోధుల త్యాగాలను అవమాన పరుస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా పరేడ్ గ్రౌండ్స్ లో హెూం మంత్రి అమితాషా చేతుల మీదుగా నిర్వహించడం కోసం సెప్టెంబర్ 17న అన్ని ఏర్పాట్లు చేస్తే కెసిఆర్ జాతీయ సమైఖ్యత అంటూ చరిత్ర కు మసి పూసి మారేడు కాయ ను చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. షోయ సోయబ్ ఉల్లాఖాన్ త్యాగాన్ని పాఠ్యంశం గా చేర్చాలన్నారు. అనంతరం షోయఉల్లాఖాన్ విగ్రహం కు బీజేపీ నాయకుల తో కలసి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులు







అర్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, బిజెవైయం అధ్యక్షుడు గంట్లా లక్ష్మారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ మండలం అధ్యక్షులు బొడ్డు పల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కుట్రలు తిప్పి కొట్టాలి

- కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలి
- దేశం గర్వించే నాయకుడు కేసీఆర్
- 8 ఏండ్లలో ఊహించని అభివృద్ధి
- ఖమ్మం పోరాటాల గుమ్మం
- గిట్టని వాళ్లు వేసే ఎత్తులు చిత్తు చేయాలి
- పండుగ వాతావరణంలో వజ్రోత్సవాలు
- మధిర వజ్రోత్సవ భారీ బహిరంగ సభలో టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు




**ఖమ్మం/మధిర, సెప్టెంబర్ 16:** మన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలొడ్డి సాధించి పెట్టిన తెలంగాణపైనా, రాష్ట్ర ప్రజలపైన కుట్రలు జరుగుతున్నాయి.. వాటిని చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలు తిప్పికొట్టాలని టీఆర్ఎస్ లోక్ సభా వక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు, వజ్రోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మధిరలో జరిగిన భారీ ప్రజా ప్రదర్శనలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి పాల్గొన్నారు.నామ అగ్రభాగాన నిలిచిన భారీ ర్యాలీ అనంతరం మధిర మార్కెట్ యార్డ్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఎంపీ నామ ఉద్వేగ పూరితంగా చేసిన ప్రసంగానికి జనం జేజేలు పలికారు. మహాత్మాగాంధీ మార్గంలో మన నాయకుడు కేసీఆర్ పోరాడి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారని అన్నారు. స్వీయ అస్థిత్వం కోసం సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో ఈ 8 ఏండ్లలో దేశం గర్వించే విధంగా సర్వతోముఖాభివృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. అనతికాలంలోనే సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి, గ్రామాలను సస్యశ్యామలం, అభివృద్ధిమయం చేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, అన్ని వర్గాల తోడ్పాటుతో కులమతాల కతీతంగా రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. దీనిని చూసి ఓర్వలేని కొంతమంది పార్లమెంట్లో తెలంగాణ గురించి పట్టించుకోని వాళ్లు ఇక్కడకు వచ్చి ప్రజల మధ్య వైషమ్యాలు రేపే విధంగా మాట్లాడుతున్నారని, విజ్ఞత కలిగిన చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలు అటువంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వ్యక్తులు, కులాలు,మతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలకు తెర లేపారని, వాటిని సమైక్యంగా తిప్పికొట్టాలని నామ అన్నారు. కేసీఆర్ దార్శనిక పాలనలో తెలంగాణ యావత్ భారత దేశానికే దిక్సూచిగా మారడం గర్వంగా ఉందన్నారు.

కేసీఆర్ లాంటి నాయకుడు లభించడం మన అదృష్టమని, అందుకే ఆయనకు అన్ని విధాలా అండగా ఉండి, గుండెల్లో పెట్టుకుని, కాపాడుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లా అంటేనే పోరాటాలు గుమ్మం... ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చై తన్యవంతులు.. ప్రతిదీ ఆలోచించి, జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. వజ్రోత్సవ ర్యాలీ, సభకు పెద్ద ఎత్తున జనం పార్టీలకతీతంగా తరలి వచ్చారు.. పండుగ వాతావరణాన్ని తలపించింది.. సీఎం కేసీఆర్ ఇదే కోరుకున్నారని నామ అన్నారు. మధిర మున్సిపల్ చైర్పచైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన జరిగిన ఈ సభలో మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ రంగి శెట్టి కోటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర, ఎర్రుపాలెం, చింతకాని, ముదిగొండ ఎంపీపీ లు మెండెం లలిత, దేవరకొండ శిరీష, కొపూరి పూర్ణయ్య, సామినేని హరిప్రసాద్, జిల్లా నాయకులు చావా రామకృష్ణ, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, మండల పార్టీల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, చేబ్రోలు మల్లికార్జున్ రావు, పంబి సాంబశివరావు, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మధిర మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు ,విద్యార్థులు, యువత, మహిళలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రదర్శనలో కదం తొక్కిన నామ

ఖమ్మం, సెప్టెంబర్ 16 తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకల సందర్భంగా టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిర నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మధిర పట్టణంలో నిర్వహించిన భారీ వజ్రోత్సవ ప్రదర్శనలో నామ పాల్గొని, వారితో కలిసి కదంతో తొక్కారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి ప్లైఓవర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ నుంచి మార్కెట్ యార్డు వరకు కొనసాగిన ఈ భారీ ర్యాలీ అగ్రభాగాన నామ ఉండి, ఆద్యాంతం అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. దాదాపు మూడు కిలో మీటర్ల వరకు ర్యాలీలో ప్రజలతో కలిసి ముఖ్యంగా మహిళా మూర్తులతో కలసి నామ కదం తొక్కారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా నామ ర్యాలీ మార్కెట్ యార్డుకు వెళ్లేంత వరకు ర్యాలీలోనే ఉండి, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు నూతనుత్తేజం కలిగించడం విశేషం. ప్రదర్శన ప్రారంభం నుంచి చివర వరకు నామ ప్రదర్శన అగ్రభాగాన ఉండి, యువకులతో కలసి, ఉరుకులు, పరుగులు పెట్టడం అందర్నీ ఆశ్చర్యపర్చింది. స్వాతంత్ర్య స్ఫూర్తిని యువతలో రగులుకొల్పిన నామ మార్కెట్ యార్డులో చేసిన ప్రసంగం సభికుల్ని మరింత విశేషంగా ఆకట్టుకున్నది. ఆయన మాట్లాడుతున్నంత సేపు సభికులు ఈలలతో సభను ఉర్రూతలూగించారు. నామ మరింత ఉత్సాహంతో కేసీఆర్ పాలన ఫలాలు గురించి వివరిస్తుంటే యువత కేరింతలు, ఈలలతో సభను వేడిక్కించారు.

# బూర్గంపాడు మండల బిజెపి మండల అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీలో చేరిక

- బిజెపి పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానించిన రేగా

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నాయకత్వంలో శుక్రవారం నాడు బూర్గంపాడు మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీ, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, టిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆహ్వానించారు.సంక్షేమ పథకాలు చూసే టిఆర్ఎస్ పార్టీలో చేరికలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ పరిపాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు, సీఎం కేసీఆర్ నిత్యం పేద ప్రజల రైతుల బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు,గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఇంతటి అభివృద్ధి, ఇలాంటి పరిపాలన చేసిన సీఎం ఎవరు లేరని ప్రజలు గ్రహించి సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధికి ప్రజల ఆనందాన్ని తెలుపుతున్నారు, ఎవరికి



సాధ్యం కానీ సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణ అభివృద్ధి బాటలతో పయనిస్తున్న తెలంగాణను సీఎం కేసీఆర్ తో సాధ్యమవుతుందని అన్నారు, పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు, ప్రతి కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు పట్టణాలు రూపురేఖలు మారిపోయాయని ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, నియోజవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన నియోజవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణచందర్రావు ,టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, సారపాక టౌన్ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కామిరెడ్డి రామకొండ రెడ్డి,గజ్జల లక్ష్మారెడ్డి,సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, పోడియం నరేందర్,సాభీర్ పాషా,సోహెల్ పాషా,గొనె దారుగా,బిట్ర సాయిబాబా,కోడిమే వెంకటేశ్వర్లు,బాలి శ్రీహరి,కొనకంచి శ్రీను,కుర్సం వెంకన్న,తిరపతి ఏసుబ్,యక్కంటి శ్రీనివాస రెడ్డి,సురేందర్ రెడ్డి, మొండెద్దుల వెంకటేశ్వర రెడ్డి,ఉండేటి గోవర్ధన్,అంతోటి రమేష్,జక్కం సర్వేశ్వరరావు, తోకల సతీష్,బొల్లు రవి,సుధాకర్,బాధవత్ లౌక్య, టిఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాలలో యుద్ధవాతావరణంలా కనిపిస్తున్న రాజకీయం

- అధికార పార్టీలో వర్గ విభేదాలతో ఉక్కిరిబిక్కిరి
- సరైన నాయకుడు లేక డీలా పడిన కాంగ్రెస్
- ఐక్యంగా కమ్యూనిస్టుల పోరాటాలు
- బహుజనులను ఏకం చేస్తున్న బిఎస్పి
- అవకాశం కోసం వేచి చూస్తున్నా బిజెపి

**చంద్రుగొండ సెప్టెంబర్16 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, బిఎస్పి రాజకీయ పార్టీలు నిత్యం ఏదో ఒక సమస్యలపై, ధర్నాలు సమావేశాలు, బహిరంగసభ లు పెడుతూ జనాన్ని ఆకర్షించడానికి ఎన్నికల నాటికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు... ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీలు, ముమ్మరంగా ప్రజల్లో పట్టు కోసం ప్రయత్నిస్తున్నాయి.2018 తెలంగాణ రాష్ట్రంలో అప్పటి,ఇప్పటి ప్రభుత్వం ముందస్తు ఎలక్షన్ లో కెళ్ళి విజయం సాధించింది.... కానీ అప్పటికీ ఇప్పటికీ మారిన పరిస్థితులు, మరియు ప్రధాన పార్టీలైన ప్రతిపక్షాలు కూడా చాలా బలంగా తయారయ్యాయి . ప్రతి విషయం కూడా క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పోరాడుతున్నాయి......

రాజకీయ పార్టీలు , పార్టీ స్థితిగతులు తెలుసుకుందాం.

**తెలంగాణ రాష్ట్ర సమితి.......**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్థాపనలో ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయం తెలిసిందే....

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన కష్టాలు తొలగిపోతాయని ఎవరికివారు ప్రకటనలు జారీ చేశారు...

ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకున్న తర్వాత ఇప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంగారు తెలంగాణా చేస్తానని హామీలు ఇచ్చారు.... కానీ ఆచరణలో మాత్రం శూన్యం... తెలంగాణలో ప్రధానంగా నిరుద్యోగ సమస్య అధికంగా ఉన్నది.... తెలంగాణ వస్తే ఉద్యోగుల వస్తాయనుకున్న మన యువత ఇప్పటి పరిస్థితి చూస్తే..... ఉమ్మడి రాష్ట్రంలో కంటే దయనీయంగా తయారైంది. రాష్ట్ర సాధన కోసం అన్ని వదులుకుని పోరాటం యువత నేడు మధ్య వయసుకు చేరి కుటుంబాలు పోషించలేని దుర్భర స్థితిలో జీవితం సాగిస్తున్నారు.. జాబ్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూసి చూసి.. అన్నిటికీ ఆగమై పోతున్నారు... ఆత్మ చంపుకోలేక పదిమందిలో తల ఎత్తు కోలేక జీవచ్ఛవాలుగా మిగిలిపోతున్నారు..... తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు ఖాయం అనుకున్నా యువత.. రాష్ట్రం తెచ్చుకోవడం కోసం ప్రాణాలు అర్పించారు.. రాష్ట్రం ఏర్పడి ఏళ్లు గడిచినా ఆ అమరుల ఇప్పటికీ నెరవేరలేదు.... దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల ఘోష... వారి కుటుంబాల ఆవేదన నిరుద్యోగుల ఎదురుచూపులు మళ్లీ యువత ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితి రావటం..... వీటన్నిటికీ అమరుల త్యాగాలను ఫలితాలను అనుభవిస్తున్న పాలకులు చెప్పాల్సిందే.....

అలాగే మరొక ప్రధానమైన సమస్య,. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషనన్ ప్రభుత్వ పరంగా ఆలస్యమైన ఈ సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.. కానీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదు హామీలు ఒట్టి మాటలేనా అని నిరుద్యోగులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇస్తానని... అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు చేస్తానని హామీ ఇచ్చారు.... కానీ నేటికీ కూడా అక్కడక్కడ మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి అందించారు.... కానీ ఇదే డబుల్ బెడ్రూం విషయంలో స్థానికంగా ఉన్న ప్రజలు డబల్ బెడ్రూమ్ నిర్మాణాలు అధికారంలో ఉండే కాంట్రాక్టర్లకు తప్పా సామాన్యులకు ఒరిగింది ఏదీ లేదని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.....

ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన పోడు భూమి సమస్య తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ విస్తీర్ణం అడవులు ఏజెన్సీ జిల్లాలో ఉండటం వలన ఇక్కడ పోడు సాగు వ్యవసాయం అనాది కాలంగా నుంచి వస్తుంది.... ఈ పోడు భూమి విషయంలో ప్రభుత్వాలకు మరియు పోడు సాగుదారులు మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటుంది.... ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీలు గిరిజనులులపై కేసులు,లాఠీచార్జీలు సాగు చేసుకున్న భూమిని దున్నటం మహిళా లను జైలుకు పంపించడం వంటి ఈ సంఘటనలు కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు చేస్తున్నాయి.

ఈ మధ్యకాలంలో దళితులకు దళిత బందు పేరట దళితులను లక్షాధికారులను చేస్తానని దళితుల ఇళ్లల్లో నిత్యం కాంతులు వెదజల్లాలి అని



ఈ పథకాన్ని రూపొందించారు... కానీ అర్హులైన దళిత పేదలకు అది అందలేదని అధికార పార్టీకి చెందిన వాళ్ల అనుచరులకు ఇస్తున్నారని నిజమైన దళితులకు అందట్లేదని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.... ఈ పథకాన్ని పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు కనుసన్నల్లో జరగాలని ఇలాంటి రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా దళితులకు చేయాలని వివిధ పార్టీలు సైతం ధర్నాలు, సభలు కూడా నిర్వహించాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండోసారి కూడా పూర్తిస్థాయిలో మెజారిటీ వచ్చిన కానీ వివిధ పార్టీల్లో గెలిచిన శాసనసభ్యులు ని పార్టీలో చేర్చుకుని పటిష్టంగా ఉందనే భావన లో తెరాస ప్రభుత్వం ఉంది.... కానీ అంతరంగ కుమ్ములాటలో పార్టీకి తీవ్ర స్థాయిలో నష్టం జరుగుతుంది..... ప్రభుత్వంలో ఒకరికి ఒకరు సహకరించు కునే పరిస్థితి లేదు... వివిధ పార్టీల నుంచి వచ్చినవారికి పాత నాయకుల మధ్య పార్టీ విభేదాలతో పార్టీ నష్టపోతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పెద్దలు అందరిని కూర్చోబెట్టి మాట్లాడి పార్టీని ఇంకా బలోపేతం చేసి మళ్లీ అధికారం రావటానికి కఠిన చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు..

**సరైన నాయకత్వం లేకపోవడంతో డీలా పడిన కాంగ్రెస్**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని మేనని గట్టిగా ప్రజలకు తెలియజేయడంలో పూర్తిస్థాయిలో విఫలమైంది..... కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న అంతర్గత చేసుకున్న విభేదాలు వలన పార్టీ ఏ కనుమరుగయ్యే స్థాయికి చేరుకొన్నది... కానీ గత సంవత్సర కాలం నుండి అధికార పార్టీ చేస్తున్న తప్పిదాలను, కాంగ్రెస్ పార్టీ సమర్థమైన నాయకుని ఎంచుకునీ అధికార పార్టీ ఆగడాలను, అధికార పార్టీ చేస్తున్న ఒంటెద్దు పోకడలను ప్రజల్లో కలిసి ప్రజల్లో మమేకమై సామాన్య జనానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేరవేస్తున్నారు... అదేవిధంగా పోడు భూమి సమస్య, డబుల్ బెడ్ రూమ్ ల సమస్య, నిరుద్యోగ సమస్య, దళిత బంధు, దళిత దండోరా అని రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు ధర్నాలు, ప్రతి గ్రామగ్రామాన ఆందోళన.. నిర్వహించడం జరిగింది. అధికార పార్టీలో కంటే ప్రతిపక్ష పార్టీ లోనే ఎక్కువ వర్గ విభేదాలతో అల్లాడి పోతుంది. ఏ రాజకీయ నాయకుడు వెంట తిరగాలో తెలియని అయోమయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉన్నా సరైన నాయకుడు లేకపోవడం తో డిలా పడిపోతుంది. ఇప్పటికైనా స్పందించి పార్టీ కి భరోసా ఇచ్చే నాయకుడు కావాలని కార్యకర్తల కోరుకుంటున్నారు.

**కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాటాలు**

పార్టీ సిద్ధాంతాలు వేరైనా, పార్టీ ఆశయాలు వేరైనా, సమస్య ఉన్నదంటే అక్కడ ఎర్రజెండాలు వలసిందే.... సామాన్య ప్రజల నుండి ప్రభుత్వ ఉద్యోగులు వరకు ప్రతి ఒక్కరు కూడా ఎర్ర జెండా నీడలో న్యాయం జరగాల్సిందే... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత కూడా నిత్యం సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి ప్రభుత్వంతో కొట్లాడి పోరాడి, సామాన్య ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ కమ్యూనిస్టులు పోరాడుతూనే ఉన్నారు.... దేశవ్యాప్తంగా వ్యవసాయ చట్టాలను సైతం పూర్తి స్థాయిలో రైతులకు ఉపయోగపడని అన్ని రాష్ట్రాల నుంచి రైతులను ఢిల్లీ నడిబొడ్డున నిలబెట్టిన ఘనత ఒక్క కమ్యూనిస్టులకు చెందుతుంది... అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోడు సాగు చేసుకునే గిరిజనులు, ఆదివాసీల కు మద్దతుగా పోడు భూమి సమస్యలు భుజాలపై మోస్తున్నది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే.... అదేవిధంగా దళిత దళిత బంధు, ఉద్యోగ సమస్య, కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్వాడి,ఆశావర్కర్లు ప్రతి ఒక్క సమస్యపై పోరాడుతున్నారు కమ్యూనిస్టులు..... మళ్లీ పూర్వ వైభవం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు......

**అవకాశం కోసం వేచి చూస్తున్న భారతీయ జనతా పార్టీ**

తెలంగాణ రాష్ట్రంలో 2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది... తదనంతరం కొన్ని నెలల వ్యవధిలోనే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో అధికార పార్టీ టిఆర్ఎస్, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ కి, షాక్ ఇచ్చి నాలుగు లోక్ సభ స్థానాలను గెలుచుకున్న ది... అప్పటినుండి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలు పెట్టింది.... అదేవిధంగా రాష్ట్రంలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో రెండు చోట్ల అధికారపార్టీకి షాక్ అభ్యర్థిలను గెలిపించుకునంది... అదేవిధంగా రాష్ట్రంలో జరిగిన మున్సిపల్, నగరపాలక ఎలక్షన్లో సైతం బిజెపి చెప్పుకోదగ్గ ఫలితాలను సాధించింది.... అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను, ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతిని పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు... మరియు అధికార పార్టీలో అసంతృప్తి వాదులు సైతం పార్టీలో చేర్చుకుని అధికారమే లక్ష్యంగా పాదయాత్రలు, బస్సు యాత్రలు, ధర్నాలు, బహిరంగ సభలు పెట్టి ప్రభుత్వాన్ని ఇరుకున పడేస్తున్నారు...

**బహుజనులను ఏకం చేస్తున్నా బీఎస్పీ**

తెలంగాణ రాష్ట్రంలో అధిక భాగం లో మేము ఉన్న రాజకీయ పార్టీలు మమ్మల్ని ఓటు బ్యాంకు కోసం ఏ తప్ప మమ్మల్ని అభివృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని నా భావనలో బహుజన లు ఉన్నారు.. ఈ క్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ( ఐపీఎస్) ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు.... రాష్ట్రంలో ఉన్న కుల వృత్తులు, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలను అధికారంలోకి తీసుకురావాలనీ అన్ని సంఘాలను ఏకం చేసి వల్లను చైతన్య పరుస్తూ ప్రతిష్ట మైన రాజకీయంగా శక్తిగా ఎదుగుతున్ననారు.